క్లుప్తంగా

నేడు డయల్ యువర్ డీఎం

రాజంపేట : రాజంపేట ఆర్టీసీ డిపోలో శనివారం డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు డిపో మేనేజరు రమణయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నుంచి 11గంటల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమాన్ని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిపో అభివృద్ధికి అమూల్యమైన సలహాలను అందజేయాలని కోరారు.

విరాళాల సేకరణ



ప్రిన్సిపల్‌కు విరాళాల మొత్తాన్ని అందజేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్స్

రాయచోటి టౌన్ : దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులైన సైనికుల కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు విరాళాలు సేకరించారు. శుక్రవారం ఎన్‌సీఓ కిరణ్‌కుమార్ తన ఎన్‌సీసీ క్యాడెట్లతో కలసి రాయచోటి పట్టణంలోని పలు విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, ఇతర ప్రజల నుంచి విరాళాలు సేకరించారు. మొత్తం సేకరించిన రూ.63 వేల రూపాయలు ప్రిన్సిపల్ డాక్టర్ హర్షలతా పంకజ్‌కు అందజేశారు. ఈ మొత్తాన్ని సైనిక్ వెల్ఫేర్ ఫండ్‌లో జమ చేయాలని ప్రిన్సిపల్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆమె ఎన్‌సీసీ క్యాడెట్స్‌ను అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం



పాన్యం చిన్నయ్య స్వగృహం వద్ద ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

ఓబులవారిపల్లె : ముక్కవారిపల్లె టీటీడీ కల్యాణ మండపంలో పాపిరెడ్డిపల్లి గ్రామస్తులు పాన్యం చిన్నయ్య కుమార్తె శుక్రవారం వివాహం జరిగింది. పాపిరెడ్డిపల్లి గ్రామంలోని చిన్నయ్య స్వగృహంలో ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా టూరిజం డైరెక్టర్ గుంటిమడుగు సుధాకర్ రాజు, పాన్యం చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్యం



వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు, సిబ్బంది

ఓబులవారిపల్లె : మండలంలోని బాలిరెడ్డిపల్లి గ్రామంలో ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామీణ ప్రాంత రోగులకు కార్పొరేట్ వైద్యం అందించడం జరుగుతుందని ఎంపీడీఓ కుళ్లాయిస్వామి పేర్కొన్నారు. బాలిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైకోట వైద్యాధికారి నవీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బిందు, ఫార్మాసిస్టు లక్ష్మీకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గంగమ్మకు పూజలు



ప్రత్యేక అలంకారంలో గంగమ్మ

రైల్వేకోడూరు : రైల్వేకోడూరులోని కొత్తకోడూరులో వెలసిన గంగమ్మకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, గ్రామస్తులు పాల్గొని అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు జరిపారు. అనంతరం నిర్వాహకులు ప్రత్యేక అలంకారం చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్చకులు ఎం.సుబ్రమణ్యం శర్మ, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

భూ సమస్యకు పరిష్కారం



అధికారులు పరిష్కరించిన గ్రామ కంఠం భూమి ఇదే

పుల్లంపేట : మండల పరిధిలోని దళవాయిపల్లి గ్రామంలో గ్రామ కంఠం భూమిని ఆక్రమించుకున్న ప్రాంతానికి శుక్రవారం తహసీల్దార్ వెంకటనారాయణ, వీఆర్ఓ సోమశేఖర్ రెడ్డిలు పరిశీలించారు. స్థలాన్ని ఆక్రమించిన పిలిపించి మాట్లాడి సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం చేశారు. కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను అధికారులు పరిష్కరించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

జగనన్నతోనే పేదలందరికీ న్యాయం

- సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్య భద్రత వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం
- సంబేపల్లె మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



శెట్టిపల్లె గ్రామంలో వృద్ధుడిని పలకరించి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

సంబేపల్లె : పేదలందరికీ న్యాయం జరగాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం సంబేపల్లె మండలం గున్నికుంట్ల, శెట్టిపల్లె పంచాయతీలలో ఎన్నికల ప్రచారాన్ని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఉపేంద్రరెడ్డి, సర్పంచ్ నాగభూషణ రెడ్డి, ఎంపీటీసీ శ్రీధర్ రెడ్డిలతో కలిసి శ్రీకాంత్ రెడ్డి నిర్వహించారు. గున్నికుంట్ల, శెట్టిపల్లె పంచాయతీలలోని గ్రామాల్లో శ్రీకాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కుటుంబాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని తెలియజేశారు. అలానే ఆయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను, ఎంపీ అభ్యర్థిగా పి.వి.మిథున్‌రెడ్డి పోటీ చేస్తున్నామన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని అభ్యర్థించారు. సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్య భద్రత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు.

ఓటు అడిగే హక్కు ఒక్క వైఎస్సార్‌సీపీకే..

వైఎస్సార్‌సీపీ నమ్ముకుంది ప్రజలను, ఆ దేవుడిని మాత్రమేనని అందుకే చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తూ ఓటును అభ్యర్థిస్తున్నామన్నారు. బలమైన వైఎస్సార్‌సీపీ ఒంటరిగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం రాష్ట్రంలో ఏ పార్టీకి లేదన్నారు. దీంతో ఒక్క జగన్‌ను ఢీ కొట్టడానికి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు జనసేన, బీజేపీతో పొత్తుల కోసం ఢిల్లీ చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగారని గుర్తు చేశారు. పార్టీలు ఏకమైన, పచ్చ మీడియా తోడున్న వైఎస్ జగన్‌ను ఓడించడం ఎవరికి సాధ్యం కాదని స్పష్టం చేశారు.

ముస్లింల సంక్షేమానికి జగన్ కృషి

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తమకు అన్ని విధాల అండగా నిలించిందని చౌటపల్లె, జాండీగారిపల్లె, శెట్టిపల్లెల్లోని ముస్లిం మైనార్టీలు శ్రీకాంత్‌రెడ్డికి తెలియజేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లింలు అన్యాయానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లింలను చంద్రబాబు అణచివేశారని, తన కేబినెట్‌లో ఒక్క ముస్లింకు కూడా మంత్రి పదవి ఇవ్వకపోవడాన్ని ఈ సందర్భంగా మైనార్టీ ఎమ్మెల్యే ఎదుట తమ బాధను వెలిబుచ్చారు. జగన్ ప్రభుత్వంలో రాయచోటి నుంచి ఒక మైనార్టీ మహిళను శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్‌ను చేయడమే కాక మైనార్టీని డిప్యూటీ సీఎంగా తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ వెంటే తాము నడుస్తామని ఈ సందర్భంగా మైనార్టీలు శ్రీకాంత్‌రెడ్డికి తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు రమేష్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, అనిరుద్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, లక్ష్మీకర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, నరసింహారెడ్డి, జిల్లా జేసీఎస్ కన్వీనర్ అమరనాథరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ వి.వెంకటరమణా రెడ్డి, మాజీ ఎంపీపీ నాగిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శివా రెడ్డి, ఎస్టీ నాయకులు బుల్లి వెంకటరమణ, తిరుపాల్ నాయక్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో శ్రీకాంత్ రెడ్డి

ఆధ్యాత్మిక సౌరభాలు వెల్లివిరిసే మాసం రంజాన్ మాసం అని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సంబేపల్లె మండలం శెట్టిపల్లెలో శుక్రవారం మాజీ జెడ్పీటీసీ ఉపేంద్ర రెడ్డి, రమేష్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబర్ రెడ్డి తదితర నాయకులతో కలిసి శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి, అనిరుద్ రెడ్డి, మాజీ ఎంపీపీ నాగిరెడ్డి, ఆనందరెడ్డి, నాయకులు జాకీర్, నౌషాద్, బాబాసాబ్, సయ్యద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

నీటిని సంరక్షించాలి



నీటి ప్రాముఖ్యతను వివరిస్తున్న విద్యార్థులు

ఓబులవారిపల్లె : భావితరాల మనుగడ కోసం నీటిని సంరక్షించుకోవాలని కరస్పాండెంట్ టి.యువరాజ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ రిషీ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువరాజ మాట్లాడుతూ నీరు లేకపోతే ఏర్పడే ఇబ్బందులను విద్యార్థులకు వివరించారు. నీటిని వృథా చేయకుండా పొదుపు చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు తాగునీరు, వర్షపునీరు ఎలా నిల్వ చేయాలనే విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ టీచర్ దామోదర్ వల్లి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

కేవీపల్లె : 40 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని ఓ నిందితున్ని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రహీముల్లా తెలిపారు. వివరాలిలా వున్నాయి. మండలంలోని గర్నిమిట్ట కస్పాకు చెందిన జ్యోతికుమార్ అక్రమంగా మద్యం బాటిళ్లు కలిగి ఉండగా శుక్రవారం పోలీసులు దాడి చేసి అరెస్ట్ చేశారు. 180 మిల్లీలీటర్ల బాటిళ్లు 40 స్వాధీనం చేసుకుని నిందితున్ని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆకేపాటితోనే రాజంపేట అభివృద్ధి

- ఎన్నికల ప్రచారంలో ఆకేపాటి తనయుడు
- నాయకులకు ఇంటింటా విశేష స్పందన



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఆకేపాటి తనయుడు సాయిభరత్

రాజంపేట టౌన్ : పదవి ఉన్నా లేకపోయినా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించే ఆకేపాటి అమర్‌నాథరెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఓటర్లు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తనయుడు ఆకేపాటి సాయిభరత్‌రెడ్డి ఓటర్లను కలిసి విన్నవించారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రచార కార్యక్రమంలో భరత్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి తన తండ్రి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి పనులు, జెడ్పీ చైర్మన్‌గా గ్రామాల అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రజలకు వివరించారు. అలాగే జగన్ చేపట్టిన సంక్షేమ పథకాల వల్ల ఆయా కుటుంబాలకు చేకూరని లబ్ధిని వివరించారు. మళ్లీ సంక్షేమ పాలన రావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్‌ను సీఎం చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పోలా విలేకరులతో మాట్లాడారు. మున్సిపాలిటీలో చేపడుతున్న ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. పట్టణంలో ప్రతి వార్డులో ప్రజలు సైతం తమ ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. ప్రజల ఉత్సాహం, ఆనందం చూస్తుంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు ఎంతో మేలు చేకూరిందో తమ ప్రచారంలో స్పష్టంగా కనిపించిందన్నారు. అంతకుముందు సాయినగర్‌లోని సాయిబాబా ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జెనుగు కృష్ణారావుయాదవ్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మిర్యాల సురేఖ, కౌన్సిలర్లు, వివిధ విభాగాల కన్వీనర్లు పసుపులేటి సుధాకర్, డీలర్ సుబ్బరామిరెడ్డి, సుబ్బారెడ్డి, కొండయ్య, బోనం పిచ్చయ్య, నాగరాజు, పోలి వేణు, పిచ్చయ్య, సాయి, పెరకం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

ఒంటిమిట్ట : మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని కాపు వీధిలో ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకుడు ముత్తుకూరు రమణారెడ్డి అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. శుక్రవారం రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలానే రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, టి.శేషారెడ్డి, ఆకేపాటి వెంకటశివారెడ్డి, మేకపాటి నందకిషోర్ రెడ్డి తదితరులు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

లక్కిరెడ్డిపల్లెలో..



నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తదితరులు

లక్కిరెడ్డిపల్లె : మండలంలోని మద్దిరేవుల గ్రామం సింగరాజుగారిపల్లెకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు చెంగ్రాజు (98) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి, స్థానిక ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ఐఆర్ఎస్ రాజ్‌కుమార్ రాజు, ఉప సర్పంచ్ సంజీవరెడ్డిలతో కలిసి చెంగ్రాజు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితోపాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేయాలి



నాగిరెడ్డిపల్లెలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు



చిన్నమండెం: అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓలు

చిన్నమండెం : ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఎంపీడీఓ రామకృష్ణలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దేవగుడిపల్లె గ్రామంలో ఓటర్లకు అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధమని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడి వర్కర్లు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నందలూరులో..

నందలూరు(రాజంపేట) : ఓటు సద్వినియోగంతో ప్రజాస్వామ్యానికి మేలు అని రాజంపేట రూరల్ సీఐ మంజునాథ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అరవపల్లి, ఆర్ఎస్ రోడ్డులో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడానికి అందరూ సహకరించాలని తెలిపారు. మండలంలో ఎటువంటి ఘర్షణలు జరిగినా కేసు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ అబ్దుల్ జహీర్, స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావాలను అలవరచుకోవాలి



అమ్మవారి ప్రతిష్ట పూజలో పాల్గొన్న భక్తులు

వీరబల్లె (రాయచోటి టౌన్) : ప్రతి ఒక్కరూ భక్తిభావాలను అలవరచుకోవాలని ఉమ్మడి వైఎస్సార్ జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి అన్నారు. శుక్రవారం వీరబల్లె మండల పరిధిలోని గడికోట గ్రామం యడపల్లె సమీపంలో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ సివి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో గంగమ్మ ఆలయం నిర్మించి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆకేపాటి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి, మాజీ ఎంపీపీ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గాలివీటి విజయభాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకుడు మదన్‌రెడ్డి, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

పెనగలూరు (ఓబులవారిపల్లె) : మండలంలోని నారాయణ నెల్లూరు గ్రామంలో రాజంపేట - నెల్లూరు రోడ్డు పక్కన ఆర్ఎంపీ డాక్టర్ చంద్ర శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.

పోషక పదార్థాలపై అవగాహన ఉండాలి



పోషక పదార్థాలపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ

రైల్వేకోడూరు అర్బన్ : పోషక పదార్థాలపై ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా అవగాహన ఉండాలని సీడీపీఓ సౌభాగ్యమ్మ శుక్రవారం తెలిపారు. రైల్వేకోడూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఉంగరాల నగర్ అంగన్‌వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించి గర్భిణులకు, బాలింతలు, చిన్న పిల్లల తల్లిదండ్రులకు పోషక విలువలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలు, తల్లిపాల విశిష్టత, ప్రయోజనాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లలలో పెరుగుదలకు పోషక విలువలు ఎంతో అవసరమని, అందువలన ప్రతి ఒక్కరూ అంగన్‌వాడి పరిధిలో పంపిణీ చేస్తున్న పోషకాలను అందుకొని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ యశోద, గుణవతి వెంకటరత్నమ్మలు పాల్గొన్నారు.

ఆడపిల్లల చదువుపై నిర్లక్ష్యం తగదు



ఆడపిల్లలకు చదువు ఆవశ్యకత తెలియజేస్తున్న అంగన్వాడీ సూపర్‌వైజర్ రెడ్డెమ్మ

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఆడపిల్లల చదువుపై తల్లిదండ్రులు నిర్లక్ష్యం తగదని, వారిని సరైన రీతిలో ప్రోత్సహిస్తే దేశం గర్వించే స్థాయిలో ఉంటారని బాలల సంరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ పీఆర్ సునీతరాజు, ఓఆర్ డబ్ల్యూ.ప్రసన్నలక్ష్మి అన్నారు. బేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా స్థానిక గుంత బజార్ అంగన్వాడీ సెంటర్‌లో అంగన్వాడీ కార్యకర్తలకు ఆడపిల్లల చదువుపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లలపై వివక్షను వీడి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేలా నడుచుకోవాలన్నారు. వారికి ఆసక్తి ఉన్న అంశంలో ప్రోత్సహించి భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలబడేలా చూడాలన్నారు. అనంతరం ఆడపిల్లల ఉన్నతికి ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో వి.రెడ్డెమ్మ, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరభద్రుడి సన్నిధిలో మేడసాని



పూజలు చేస్తున్న అవధాని మేడసాని

చిట్వేలి : ఎంతో చరిత్ర కల్గిన ఆలయాన్ని దర్శించుకోవడం మహాభాగ్యమని సహస్రావధాని మేడసాని మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం పాత చిట్వేలిలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయాన్ని కంచి పీఠం స్వాములతో కలిసి మేడసాని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో తిరుమల విశ్వనాథం, సుబ్బరాయుడు, శ్రీనివాసులు, సుబ్బరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి సౌకర్యాలు కల్పించాలి

కడప సెవెన్ రోడ్స్ : సార్వత్రిక ఎన్నికలలో పాల్గొనే సిబ్బందికి తగిన సౌకర్యాలు కల్పించాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. కలెక్టరేట్ పరిపాలనాధికారి కె.విజయకుమార్‌ను కలిసి శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ పోలింగ్ సిబ్బందికి తగిన మినహాయింపులు, సౌకర్యాలను కల్పించాలన్నారు. 58 సంవత్సరాల వయస్సు దాటిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు, గర్భవతులు, చిన్న పిల్లల తల్లులకు, అంగవైకల్యం, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి, మానసిక వైకల్యం, అంగ వైకల్యం కలిగిన పిల్లల తల్లులను ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. క్యాడర్, సీనియారిటీ ప్రాతిపదికన విధులు కేటాయించాలని కోరారు. మహిళలకు వారు పనిచేస్తున్న అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పట్టణ కేంద్రాలలో ఎన్నికల విధులను కేటాయించాలన్నారు, ఎన్నికల విధుల నిర్వహణ సందర్భంగా త్రాగునీరు, భోజన, వసతి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలలో ఒకే విధమైన రెమ్యునరేషన్ విధానం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు జి.గోపీనాథ్, చింతకొమ్మదిన్నె మండలం ప్రధాన కార్యదర్శి బి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకోవాలి



మాట్లాడుతున్న డీవైఈవో శ్రీరామ్ పురుషోత్తం

కేవీపల్లె : విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకోవాలని మదనపల్లె డివిజన్ డీవైఈవో శ్రీరామ్ పురుషోత్తం అన్నారు. శుక్రవారం మండలంలోని వగళ్ళ కస్తూర్బాగాంధీ గురుకుల విద్యాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. తొమ్మిదవ తరగతి విద్యార్థినులతో ముఖాముఖి సంభాషణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆంగ్లంపై పట్టు సాధించాలని కోరారు. విద్యార్థునులు లక్ష్యసాధన కోసం ఐదు మార్గాలైన క్రమశిక్షణ, కోరిక, సంకల్పం, అంకితభావం, ఆరోగ్యం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. శ్రావణి, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

'వైవీయూ' సుందరీకరణ

వైవీయూ: యోగి వేమన యూనివర్సిటీ క్యాంపస్‌ను సుందరీకరించేందుకు ఎన్ఎస్ఎస్ యూనిట్ 3, 6, 9 విద్యార్థులు శుక్రవారం శ్రీకారం చుట్టారు. యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్. వెంకట్రామిరెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు వివిధ ఆకృతులలో ఉన్న చెట్లపై వన్య ప్రాణుల చిత్రాలు రూపొందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రీనివాసరావు, శ్రీధర్ రెడ్డి, మృత్యుంజయరావు, అధ్యాపకులు బి.ఈరప్ప, చినరాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి పొదుపుపై అవగాహన

వైవీయూ ఎన్ఎస్ఎస్ యూనిట్- 4 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీత ఆధ్వర్యంలో పెండ్లిమర్రి మండలం మిట్టమీదపల్లిలో శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు. 'నీటి పొదుపు'పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఆసుపత్రుల యజమానులకు అవగాహన

కడప కార్పొరేషన్ : బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ సక్రమంగా జరగాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా.చంద్రశేఖర్ అన్నారు. కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో నగరంలోని ఆసుపత్రుల యజమానులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ఎమ్.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలోని బయో మెడికల్ వ్యర్థాలను ఘన వ్యర్థాలలో కలపవద్దని సూచించారు. సూదులు, దూది, సెలైన్ బాటిళ్లు, ఇతరత్రా వ్యర్థాలను ప్యాక్ చేసి సక్రమంగా వాహనాలకు అందించాలన్నారు. ఈ నెల 23వ తేదీ నుంచి ఈ షరతులను ఉల్లంఘించిన వారికి భారీ జరిమానా విధిస్తామని, వారి రిజిస్ట్రేషన్ నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డా.కె.ఉమామహేశ్వరరావు, కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఇంజినీర్ అనిల్ కుమార్ రెడ్డి, కడప నగరపాలక సంస్థ పర్యావరణ ఇంజినీర్ ఎల్.రవీంద్రనాథ్‌రెడ్డి, అనలిస్ట్ సునీల్ కుమార్, శ్రీవెన్ ఎన్విరాన్మెంట్ టెక్నాలజీస్ ప్రతినిధి నరసింహులు పాల్గొన్నారు.

ప్రతి నీటిబొట్టు విలువైనది



ఇంకుడుగుంతల నమూనాను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

రాయచోటి టౌన్ : భవిష్యత్తు తరాల వారికి మనం అందించే అతి విలువైన వనరు నీరు మాత్రమేనని రాయచోటి ఏపీ మాడల్ స్కూల్ ప్రిన్సిపల్ రేఖ అన్నారు. శుక్రవారం ఏపీ మోడల్ స్కూల్లో ప్రపంచ జల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమిపై అధిక భాగం నీటితో కప్పబడి ఉన్నప్పటికీ నీటిని దుర్వినియోగం చేయడం వలన చాలా నీరు వృథాగా పోతోందని చెప్పారు. నీరు చాలా విలువైందని నీటి పొదుపుగా వాడాలని చెప్పారు. ఇంకుడు గుంతలు నిర్మించి నీటిని ఒడిసిపట్టాలని సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఎన్‌సీసీ కో ఆర్డినేటర్ వి.ప్రసన్నకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.